# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 28 | పేజీలు: 5 | వెల: రూ.4/- | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం కేసు..
## దోషికి 21 ఏళ్లు జైలు శిక్ష

నల్గొండ, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం)



ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు తీర్పు ఇచ్చింది. దోషి దోమల రాముకు 21 ఏళ్లు జైలు శిక్ష, రూ.30 వేలు జరిమానా విధించింది. ఈ ఘటనపై 2018 ఫిబ్రవరిలో చిట్యాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. 2022 నుంచి నల్గొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి సోమవారం తీర్పు వెలువరించారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

## ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో
# ప్రభుత్వం చర్చలు సఫలం
### ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్‌కు కమిటీ: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం)



తెలంగాణలోని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. చర్చలు సఫలం కావడంతో తరగతుల బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి తరగతులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. "విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంలాంటిది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసింది. పదేళ్ల పాటు ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను పెండిగ్‌లో పెట్టి భారంగా మార్చింది. వారు విధ్వంసం చేసిన అంశాలను మేం క్రమక్రమంగా సరిదిద్దుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజురియింబర్స్‌మెంట్ సమస్యను కూడా పరిష్కరిస్తాం. ఈ పథకానికి సంబంధించి కళాశాలల వద్ద రూ.600 కోట్ల విలువైన టోకెన్లు ఉన్నాయి. ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చాం. ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం ఒక కమిటీ వేయాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు యాజమాన్యాలు చెప్పాయి. బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు ధన్యవాదాలు" అని తెలిపారు.


## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై దిగివచ్చిన ప్రభుత్వం



మాజీ విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డిని కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు

### మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం) విద్యార్థులు బంద్ పాటిస్తే కానీ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయటం ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని మైలార్దేవ్పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ఆరోపించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలకు సంబంధించి మాజీ విద్యామంత్రి, ప్రతిపక్ష నేత సబితా ఇంద్రారెడ్డి చేసిన నిరంతర కృషి, గట్టిగా చేసిన డిమాండ్ల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం చివరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఈ నిర్ణయంపై ఆధారపడి ఉంది. సబితా ఇంద్రారెడ్డి విద్యార్థుల సమస్యను రాష్ట్ర ప్రజల ముందుంచి, బలమైన స్వరంగా పోరాడారు. ఈ కారణంగానే వేల కోట్లు రూపాయల బకాయిలు విడుదల కావడానికి దారితీసింది.విద్యార్థుల తల్లిదండ్రుల మనోభావాలను ప్రతిబింబిస్తూ, వారికోసమే శ్రమించి విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## వక్ఫ్ చట్టం అమలుపై స్టేకు
# సుప్రీం నిరాకరణ
### ఆ మూడు నిబంధనలపై మాత్రం స్టే
### వక్ఫ్ చట్టం అమలుపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం)

దేశవ్యాప్త ఆందోళనలకు కారణమైన వక్ఫ్ చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాజ్యాంగబద్ధత ఉన్నందున మొత్తం చట్టంపై స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. అయితే వక్ఫ్ చట్టంలోని పలు నిబంధనల అమలుపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. కనీసం ఐదేళ్లుగా ఇస్లామ్ మతాన్ని అనుసరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్‌ను రూపొందించగలరనే నిబంధన కూడా స్టే ఇచ్చిన జాబితాలో ఉంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు సోమవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. వక్ఫ్ చట్టంలోని అన్ని సెక్షన్లను సవాలు చేస్తూ దాఖలైన ప్రాథమిక అభియోగాలపై తాము విచారణ జరిపామని, ఆ మొత్తం చట్టంపై స్టే విధించేంతగా పరిస్థితేం కనిపించలేదన్నారు. ఎందుకంటే పిటిషనర్ల ప్రధాన ఆందోళన, అభ్యంతరం అనేది 3(ఆర్), 3సీ, 14, వంటి పలు సెక్షన్లపైనే ఉందని పేర్కొన్నారు. ముస్లిమేతర వ్యక్తులకూ వక్ఫ్ బోర్డ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా అవకాశం ఇవ్వొచ్చంటూ చట్టంలో చేసిన సవరణపై స్టే ఇవ్వలేమని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. వీలైనంత మేరకు ముస్లిం వర్గానికే ఆ పదవిని కేటాయించేందుకు ప్రయత్నించాలని నిర్దేశించింది. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ మండళ్లలో ముస్లిమేతరుల సంఖ్యను 4 నుంచి 3కు తగ్గిస్తున్నట్లు పేర్కొంది.

### వక్ఫ్ చట్టంలో స్టే విధించిన కీలక నిబంధనలివీ

కనీసం ఐదేళ్లుగా ఇస్లామ్ మతాన్ని అనుసరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్‌ను క్రియేట్ చేయగలరనే నిబంధనపై సుప్రీంకోర్టు స్టే విధించింది. వక్ఫ్‌ను ఎవరు రూపొందిచవచ్చు? తప్పకుండా ఇస్లామ్‌ను అనుసరిస్తున్న వారే దీన్ని రూపొందించాలా? అనే దానిపై కొత్త రూల్స్ సిద్ధమయ్యే వరకు, ప్రస్తుత నిబంధనపై స్టే అమల్లో ఉంటుందని పేర్కొంది.

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి వక్ఫ్ ఆస్తిలో కలుపుకుంటే, వివాదం పరిష్కారానికి ప్రభుత్వం ఒక అధికారిని నియమిస్తుందనే నిబంధన వక్ఫ్ చట్టంలో ఉంది. దీనిపై స్టే విధించింది.


## గ్రామాల్లో వీధి దీపాల బాధ్యతలు
# సర్పంచులకే
### పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ
### సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
### ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
### పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
### అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం)



వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు– అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి –టె–ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ– వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు.

## డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల సేవించే వారి ఆచూకీ కోసం గాలింపు





డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా, తనిఖీలను పర్యవేక్షిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

బుద్వేల్, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం)

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ సులేమాన్ నగర్ పరిధిలో సోమవారం డ్రోన్ కెమెరా ద్వారా గంజాయి, మత్తు పదార్థాలు సేవించేవారు, పేకాట ఆడేవాళ్ల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అధునాతన టెక్నాలజీని ఉపయోగించి నేరాలను అరికట్టే కార్యక్రమంలో భాగంగా డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా చేపట్టినట్లు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేది శ్రీనివాస్ తెలిపారు. రాజేంద్రనగర్ ఏసీపీ తులా శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు లతో కలిసి సోమవారం మొదటిసారిగా ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు .. ఇకమీదట బహిరంగ ప్రదేశాలలో ఎవరు మద్యం సేవించినా , గంజాయి సేవించినా , పేకాట ఆడినా పసిగట్టడం జరుగుతుందన్నారు. నూతన టెక్నాలజీలో భాగంగా గంజాయి వాసన ను కూడా డ్రోన్ కెమెరా ద్వారా గ్రహిస్తుందన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు
### అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి
### అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్, 15 (నమస్తే ఉదయం)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ,

..మిగతా 2లో

# దేశంలో ఇప్పటికే కన్వెన్షనల్ ఎనర్జీ కెపాసిటీ కంటే
# రెన్యువబుల్ ఎనర్జీ ఇన్స్టాల్ కెపాసిటీ ఎక్కువగా ఉంది

### ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎనర్జీ డిపార్ట్మెంట్ నవీన్ మిట్టల్ ,

### లివిద్యుత్ ఇంజనీర్లు చాలా నిబద్ధతతో నిరంతరం పనిచేస్తున్నారు:టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి అబ్దుల్ ఫారుకీ

### విద్యుత్ శాఖలో నెట్వర్క్ అభివృద్ధి చెందిన దానికి అనుగుణంగా మాన్పవర్ రిక్రూట్మెంట్ జరిగితే దోహదం: రత్నాకర్ రావు


ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ను సన్మానిస్తున్న పవర్ ఇంజనీర్ అసోసియేషన్ ప్రతినిధులు


టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం) దేశంలో ఇప్పటికే కన్వెన్షనల్ ఎనర్జీ కెపాసిటీ కంటే రెన్యువబుల్ ఎనర్జీ ఇన్స్టాల్ కెపాసిటీ ఎక్కువగా ఉందని ప్రభుత్వ ఎనర్జీ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అన్నారు. సోమవారంమోక్షగుండం విశ్వేశ్వరయ్య 165 వ జయంతి 58 వ ఇంజనీర్స్ డే ని టీజీ జెన్కో ఆడిటోరియంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టి జి పి ఈ ఏ ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి జి పి ఈ ఏ ప్రెసిడెంట్ రత్నాకర్ రావు మాట్లాడుతూ... మోక్షగుండం విశ్వేశ్వరయ్య విశేషణలను కొనియాడుతూ, పవర్ సెక్టార్ లో జరుగుతున్న సత్వర మార్పుల గురించి చెప్పారు. పెరుగుతున్న నెట్వర్క్ అభివృద్ధి, డిమాండ్ దేశంలో ఎలా మారుతున్నది అనే విషయాన్ని విపులంగా వివరించారు. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా చాలా వేగంగా పవర్ సెక్టార్ లో మార్పులు చోటు చేసుకుంటూ ఉన్నాయని అందుకు అనుగుణంగా ఇంజనీర్స్ కూడా స్పందించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యుత్ శాఖ మంత్రి ఎవరు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ నాయకత్వంలో విద్యుత్ డిమాండ్ ను నిరంతరాయంగా సరఫరా చేయగలుగుతున్నామని తెలియజేశారు. ప్రభుత్వము మరియు యాజమాన్యాల తోడ్పాటు తోనే నిరంతర సరఫరా సాధ్యమవుతుందని ,అందులో పనిచేస్తున్న ఇంజనీర్ల యొక్క నిబద్ధతను వారు కొనియాడారు. ప్రెసిడెంట్ రత్నాకర్ రావు మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలలో నెట్వర్క్ అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని, కానీ నెట్వర్క్ అభివృద్ధి చెందిన దానికి అనుగుణంగా మాన్పవర్ రిక్రూట్మెంట్ జరిగితే నిరంతరాయ విద్యుత్ సరఫరాలో సహాయపడుతుందని విన్నవించారు. అలాగే 1999 - 2004 మధ్య రిక్రూట్ అయిన వారికి జిపిఎఫ్ సదుపాయం కల్పించాలని కోరారు. సాంక్షన్ పోస్టులు, జనరల్ ట్రాన్స్ఫర్ పాలసీ, ప్రమోషన్లు త్వరగా కల్పించాలని విన్నవించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎనర్జీ డిపార్ట్మెంట్ నవీన్ మిట్టల్ , టీజీ జెన్కో సిఎండి శ హరీష్ , టీజీఎస్పీడీసీఎల్ సిఎండి అబ్దుల్ ఫారుకీ అన్ని విద్యుత్ సంస్థల యొక్క డైరెక్టర్లు చీఫ్ ఇంజనీర్లు , ఇంజనీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎనర్జీ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఇంజనీర్ల సేవలను కొనియాడారు.అదేవిధంగా విద్యుత్ నెట్వర్క్ ప్రపంచంలో గానీ, దేశంలో గానీ ,అలాగే రాష్ట్రంలో గాని ఎంత వేగంగా విస్తరిస్తుంది అనే విషయాన్ని సవివరంగా తెలియజేశారు. వారు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనర్జీకి ఇస్తున్న ప్రాముఖ్యతను కూడా వివరించారు. దేశంలో ఇప్పటికే కన్వెన్షనల్ ఎనర్జీ కెపాసిటీ కంటే రెన్యువబుల్ ఎనర్జీ ఇన్స్టాల్ కెపాసిటీ ఎక్కువగా ఉ ఒందని తెలియజేశారు. అదే విధంగా బ్యాటరీ స్టోరేజ్ సిస్టం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ సిస్టం ద్వారా విద్యుత్ టారిఫ్ ను ఎలా కంట్రోల్ చేసుకోవచ్చు తెలియజేశారు. రానున్న రోజుల్లో రెన్యువబుల్ ఎనర్జీ స్థాపతశక్తి 250 +జౌ ఉంటుందని తెలియజేశారు.అలాగే విద్యుత్ సంస్థలలోని మాన్ పవర్ రిక్రూట్మెంట్ ,ప్రమోషన్లు , సాంక్షన్ పోస్టులు, ట్రాన్స్ఫర్ పాలసీ , జిపిఎఫ్ విషయంలో త్వరలోనే పరిష్కారం చూపే విధంగా ప్రయత్నిస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న టీజీ జెన్కో సిఎండి హరీష్ మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఇంజనీర్లు చాలా నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలియజేశారు . ట్రాన్స్ఫర్ పాలసీ , మాన్ పవర్ రిక్రూట్ చేసే విషయంలో, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశానికి హాజరైన టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి అబ్దుల్ ఫారుకీ మాట్లాడుతూ... విద్యుత్ ఇంజనీర్లు చాలా నిబద్ధతతో నిరంతరం పనిచేస్తారని కొనియాడారు.హైదరాబాదులో కుండ పోత వర్షం ఉ న్నప్పటికీ నెట్వర్క్ ఫెయిల్ కాకుండా మెయింటైన్ అవుతున్నది అంటే అది సంస్థలోని ఇంజనీర్ల యొక్క కృషి వల్లనేనని తెలిపారు. ఇందుకోసం ఎమర్జెన్సీ స్టాఫ్ ను అందుబాటులో ఉంచి సమస్య తొందరగా రిస్టోర్ అయ్యేలాగా కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే హైదరాబాదు పట్టణంలో మొత్తము అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ సమావేశానికి టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి హాజరు కానప్పటికీ వారు పంపించిన సందేశానుసారం ప్రస్తుత ఈ వర్షాకాల సీజన్ లో వరదలు ఉధృతంగా ఉ న్నప్పటికీ, విద్యుత్ సరఫరాని నిరంతరాయంగా ఇచ్చే విషయంలో, సిస్టం రిస్టోర్ చేసే విషయంలో విద్యుత్ సిబ్బంది యొక్క కృషి గుర్తించగలిగిందని తెలియజేశారు.మీరు ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రత్నాకర్ రావు అసోసియేట్ ప్రెసిడెంట్ జనప్రియ అడిషనల్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ,ఎన్ పి డి సి ఎల్ సెక్రటరీ సౌమ్యా నాయక్ , ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం) ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి, కలెక్టర్ సంతోష్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.పని చేసిన కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వకపోతే వారు కుటుంబాలను ఏ విదంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. కార్మికుల ఖాతాలో నేరుగా నగదు జమ చేయకుండా మహిళా సంఘాలకు అప్పచెబుతున్నారని,దీనివల్ల మహిళా సంఘాలు తాము తీసుకున్న అప్పులను సక్రమంగా చెల్లించకపోవడం వల్ల,బ్యాంకు లు పాఠశాల పరిశుధ్య కార్మికుల వేతనాలను తీసుకుంటున్నారని అన్నారు.కొంతమంది "ఖ్యా చైర్మన్ లు కార్మికుల వేతనాలు ఇవ్వడానికి కమిషన్లు అడుగుతున్నారని,కమిషన్లు ఇవ్వని కార్మికులకు ఇప్పటికి చెక్ లపై సంతకాలు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత విద్యా సంవత్సరంలో కూడా పూర్తి స్థాయిలో వేతనాలు ఇవ్వకుండా కేవలం 8 నెలలు మాత్రమే ఇచ్చారని కానీ పనులు మాత్రం సంవత్సరం మొత్తం చేయించుకున్నారని అన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెండింగ్ లో ఉంచడం సరైనది కాదన్నారు. కొన్ని పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు వచ్చే అతి తక్కువ వేతనాలలో సైతం గత విద్యా సంవత్సరంలో కోత విధించారని,పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించే విదంగా విద్యాశాఖ ద్వారా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.కార్మికులతో సంవత్సరం మొత్తం పని చేయించుకొని తక్కువ నెలల వేతనాలు ఇవ్వడం సరైంది కాదన్నారు.కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 3నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని,పాఠశాలలు పరిశుభ్ర పరచడానికి అవసరం ఐన మెటీరియల్ ను ప్రభుత్వమే ఇవ్వాలని,పారిశుధ్య కార్మికులకు వేతనాలు నేరుగా కార్మికుల ఖాతాలలోనే జమ చేయాలని, కార్మికులకు ఇచ్చే వేతనాలు నెల నెల సక్రమంగా చెల్లించాలని,సంవత్సరం మొత్తం వేతనాలు చెల్లించాలని, పియఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే తమ సమస్యలు పరిష్కరించుకోగలరని ఆ దిశగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రఘు,రేణుక, కార్మికులు గోవిందమ్మ,సంతోషమ్మ, మల్లమ్మ,అకిరా బేగం,లక్ష్మన్న,మురళి, నాగరాజు, గోవిందు,వెంకటన్న,భాగ్యమ్మ, నర్సింహ, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి...

జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్దరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు.



## అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు!

### డీఎస్పీ వై .మొగిలయ్య

### ప్రజల భద్రతకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగామ్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం)ప్రజల భద్రత కొరకే కమ్యూనిటీ ప్రోగ్రామ్ లు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డి. ఎస్పీ మొగిలయ్య అన్నారు. సోమవారం గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చింతలపేటలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ సి.ఐ. శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ వై .మొగిలయ్య కాలనీ ప్రజలతో మాట్లాడి చింతలపేట ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే ఏ సమయంలో అయిన స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయాల్ 100 కాల్ చేసి సమాచారం అందించినప్పుడు గద్వాల్ పట్టణ పోలీస్ వారు వెంటనే ప్రతిస్పందిస్తారని తెలిపారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక చర్యల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, నిల్వ మరియు సరఫరాపై నిఘాలో భాగంగా 70మంది పోలీస్ ఫోర్సు తో చింతలపేటలో 200 ఇండ్లను, ఇంటి పరిసరాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అమ్మకానికి పెట్టుకున్న 10 కల్లు ప్యాకెట్లు, ధ్రువపత్రాలు లేనటువంటి 28 ద్విచక్ర వాహనాలను సిజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ వై .మొగిలయ్య మాట్లాడుతూ..... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఈప్రాంతంను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని, ఈప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించడం, ఎలాంటి దృవ పత్రాలు లేని వాహనాలను గుర్తించడానికి, అన్ క్లెయిమడ్ వాహనాలు, ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు, తదితర వాటిని చట్ట విరుద్ధంగా అక్రమంగా నిల్వ ఉంచడం, అమ్మడం చేయడం, రవాణా చేసే వారిని గుర్తించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో మరొక ముఖ్య ఉద్దేశం చట్ట ప్రకారం జీవనం సాగించే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం, వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిధంగా చట్ట విరుద్ధంగాఎవరు పనిచేసిన, ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని డీఎస్పీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ సిఐ శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్సై జంగిర్, మల్దకల్ ఎస్సై నందీకర్, ధరూర్ ఎస్సై శ్రీహరి, గట్టు ఎస్సై కె.టి. మల్లేష్, కె.టి. దొడ్డి ఎస్సై బి. శ్రీనివాసులు, డి. సి. ఆర్. బి. ఎస్సై బి.స్వాతి, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, ఆర్ఎస్ఐ రామకృష్ణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.


మొయినాబాద్ డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందచేస్తున్న క్యాసారం శంకర్ రావు మాదిగ

## వికలాంగుల పెన్షన్‌లను పెంచాలి : క్యాసారం శంకర్ రావు మాదిగ

బుద్వేల్, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు రూ 6వేలు, వితంతువులు, వృద్ధులకు రూ. 4వేల చొప్పున పెన్షన్ ను చెల్లించాలని మహాజన సోషలిష్ పార్టీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి క్యాసారం శంకర్ రావు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మొయినాబాద్ డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్ కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా క్యాసారం శంకర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు మొయినాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే వికలాంగులకు రూ .6 వేలు , వృద్దులకు, వితంతువులకు, వృత్తి దారులకు రూ 4 వేలు పెంచుతాం నమ్మ బలికి ఓట్లు వేయుంచుకొని నేటికీ 18 నెలలు గడిచిందన్నారు . అయినా పెన్షన్ పెంచకపోవడం అందరిని మోసం చేయడం దగకోరు తనం అన్నారు. తక్షణమే రేవంతరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి అర్హత గలవారికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు . ఈ ధర్నా లో మొయినాబాద్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు దార్గు పల్లి రాజు మాదిగ, సీనియర్ నాయకులు బోడ బిక్షపతి మాదిగ,మల్లని మహేష్ మాదిగ,నాగిరెడ్డి గూడ గ్రామ అధ్యక్షులు జీనకుంట అనిలదిప్ కుమార్ మాదిగ,తొండుపల్లి మహేందర్ మాదిగ, కోళ్ల శివ, వినోద, జయమ్మ, పెంటమ్మ, కమలమ్మ, బి. రాములు, లక్ష్మియ్య, తదితరులు పాల్గున్నారు


పెద్ద తాళ్ళ కుంట వద్ద ఉన్న ఓపెన్ జిమ్..


యోగా కేంద్రం

## పెద్ద తాళ్లకుంట ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్‌లను తిరిగి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి

బుద్వేల్ , సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం) : హైదర్ గూడ శివానగర్ - ఉప్పర్ పల్లి ని అనుకుని ఉన్న పెద్ద తాళ్లకుంట చెరువు కు ఉన్న ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లపై మళ్లీ సర్వే చేసి కొత్తగా హద్దులు ఏర్పాటు చేయాలని స్థానికులు, మార్నింగ్ వాకర్స్ కోరుతున్నారు. పెద్ద తాళ్ళకుం ట చుట్టురా గతంలో బండ్ నిర్మించగా, ఆ పక్కనే ఉన్న చెరువు స్థలాలు అన్ని స్థానిక పెద్ద మనుషులు ఆక్రమించుకున్నారన్నారు. చెరువు ను ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో రెండు సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు స్థానిక ప్రజలు, మార్నింగ్ వాకర్స్ కోసం ఓపెన్ జిమ్ తో పాటు యోగా చేసుకోవడానికి ఓ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ స్థలాలు మావని రెండు సంవత్సరాల తర్వాత రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారుల వద్దకు ఓనర్స్ వచ్చి తమ వద్ద ఉన్న పత్రాలను చూపించారు. అవి హుడా లే ఔవుట్ భూములను, ఆందులో మా స్థలాలు ఉన్నాయని, మా స్థలాలలో ఓపెన్ జిమ్ చేశారని తెలిపారు. తిరిగి అధికారులు పరిశీలించి అవి ప్రైవేటు వ్యక్తులవేనని తేల్చారు. ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ ను. యోగా స్థలాన్ని వేరే చోటకు మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపద్యంలో పెద్ద తాళ్ల కుంట కు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఎంత స్థలం ఉంది. దాని ఎఫ్ టీ ఎల్ ఎంత, బఫర్ జోన్ ఎంత అని చూసి సర్వే చేసి చెరువు స్థలాన్ని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు కాపాడాలని స్థానికులు, మార్నింగ్ వాకర్స్ కోరుతున్నారు.

### ఓపెన్ జిమ్ స్థలం ప్రైవేటు వ్యక్తులదే: టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్

హైదర్ గూడ, శివానగర్- ఉప్పర్ పల్లి ని ఆనుకుని ఉన్న పెద్ద తాళ్లకుంట పక్కన రెండు సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, మార్నింగ్ వాకర్స్ చేస్తున్న యోగా స్థలాలు ప్రైవేటు వని రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తేల్చారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ మాట్లాడుతూ. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసిన ప్లాట్ హుడా లే ఔవుట్ లోనిదన్నారు. రెండు సంవత్సరాల క్రితం అక్కడ ఓపెన్ జిమ్ ఎలా వేశారో తెలియదన్నారు. స్థలం యజమానులు వచ్చి ఫిర్యాదు చేయగా ఆ స్థలాన్ని పరిశీలిం చడం జరిగిందన్నారు. ఓపెన్ జిమ్ ను వేరే చోట వేయడం జరుగుతుందన్నారు.

## రేవులపల్లి నుంచి నందిమల్ల మధ్యనే హైలేవల్ రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి




ధరూర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం) ధరూర్మండల రేవులపల్లి నుంచి అమరచింత మండలం నందిమల్ల గ్రామాల మధ్యనే హైలేవల్ రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు సోమవారం జూరాల డ్యాం మీద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...జూన్ నెలలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉ త్తమ్ కుమార్ రెడ్డి, జూరాల ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా రేవులపల్లి నుండి నందిమల్ల గ్రామల మధ్య హైలేవల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేయుటకు రూ. 121.92 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు.కొన్ని అనివార్య కారణాల వల్ల గద్వాల మండలం కొత్తపల్లి- ఆత్మకూరు మండలం జూరాల గ్రామల మధ్య బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. కొత్తపల్లి ,జూరాల మధ్య బ్రిడ్జి నిర్మాణాన్ని జూరాల ప్రాజెక్ట్ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలందరం వ్యతిరేకిస్తూన్నామని పేర్కొన్నారు.గతంలోనే ధరూర్ మండలంలో నిర్మిస్తున్న జూరాల ప్రాజెక్టులోవల వందల ఎకరాల భూములు, ఇండ్లు కోల్పోయామని గుర్తు చేశారు. జూరాల ప్రాజెక్టు సమీపంలో రేవులపల్లి, నందిమల్ల గ్రామాల మధ్య హైలేవల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు చేపడితే జూరాల ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడమే కాక, మక్తల్, నారాయణపేట్, అమరచింత, ఉప్పేర్, ధరూర్, రాయచూర్, గద్వాల తదితర ప్రాంతాలకు రవణా సౌకర్యం పెరుగుతోందన్నారు. కొత్తపల్లి - జూరాల బ్రిడ్జి నిర్మిస్తే ప్రజలు రవణా సౌకర్యం తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కొత్తపల్లి - జూరాల వరకు అనుమతులు ఇచ్చిన బ్రిడ్జి ప్రతిపాదన పనులు తక్షణమే నిలుపదల వేయాలని రేవులపల్లి, చింతరేవుల, నర్సందొడ్డి, ఏములోనిపల్లి, పెద్దపాడు, వానపల్లె, ఉప్పేరు గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అనంతరం గద్వాల్‌లో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి సరిత, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ బాసుహన్మంతునాయుడుకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు.

# రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


రాష్ట్రీయ పోషణ్ మాహ్2025 పోస్టర్స్‌ను విడుదల చేస్తున్నా కలెక్టర్, ఇతర అధికారులు

జనగామ, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం): ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ సెప్టెంబర్ మాసం మొత్తం చేపట్టే రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్న లోమ్ లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీఓలకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సెప్టెంబర్ 17వ తేది నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణ్ మాహ్ ప్రాముఖ్యతపై 6 థీముల పై పనిచేయాలని, ముఖ్యంగా పిల్లలు ఉబకాయం, అంగన్వాడి సెంటర్లలో ఈసీసీఈ పోషన్ బి పడాయి బి, చిన్నపిల్లలకి ఆహార పద్ధతులు నిర్వహించడం, మగవారు అనుబంధ ఆహార తయారీపై వంటల పోటీలు నిర్వహించడం, అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు అపార్ అపార్ ఐడి , అభా ఐడి డిజిటలైజేషన్ చేయడం, స్వదేశీ బొమ్మల తయారీ స్థానిక వంటలు స్వయంగా తయారు చేయడానికి ప్రోత్సహించడం వంటివి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. వీటిపై సెప్టెంబర్ 17వ తేది నుంచి అక్టోబర్ 16 వరకు వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ముందుగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతల నివేదిక , చిన్నారులచే కథలు చెప్పుట, 0-5 ఏళ్ల పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బృందాలు గుర్తించాలని ఆదేశించారు. ఆశాలు, ఏఎన్ఎంలు తక్కువ బరువు ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి, పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు, చేతుల శుభ్రత, శానిటేషన్, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించాలని, రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, వంటల పోటీలు, న్యూట్రీ గర్డెన్లను ఏర్పాటు చేయాలని, పిల్లల, మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈకార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కే లు, పంచాయతీ కార్యదర్శులు, ఏంపిడిఓ లు, ఎంపిఓ లు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, మండలలో ,గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆదేశించారు.అనంతరం రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 పోస్టర్ను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ , మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున్ , లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ,పోషణ్ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేసిన జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించి సోమవారం విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జనగామ పట్టణంలోని రైల్వే బ్రిడ్జిపై స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేందుకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బరియల్ గ్రౌండ్స్ కబ్రస్తాన్ నిర్వహణ చేపట్టాలన్నారు, వ్యవసాయ మార్కెట్ రోడ్డు కి దగ్గరగా వర్షపు నీరు వెళ్లే విధంగా రోడ్డు డ్యామ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. బాణాపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ తోపాటు ఇంటర్నల్ రోడ్స్ చేపట్టాలన్నారు. అలాగే సర్వేనెంబర్ 53/1లో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అదనంగా నిధులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు .ప్రభుత్వ పథకాలలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి అన్నారు.షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్స్ పంపిణీ కొరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలాముఖి జీవిత సహచరి సీతాదేవి కన్నుమూత



జనగామ, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం): ప్రముఖ విప్లవ కవి, దిగంబర కవులలో ఒకరైన జ్వాలాముఖి జీవిత సహచరి సీతాదేవి (85) అనారోగ్యంతో సోమవారం ఉదయం అంబర్ పేటలోని తమ స్వగృహంలో కన్నుమూశారు.సీతాదేవి చాలా కాలంగా విపరీతమైన మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్నారు. ఫలితంగా తీవ్రమ్మైన జ్వరంతో లేవలే ని స్థితికి చేరుకున్నారు. వారి తమ్ముడు డాక్టర్ చారి పర్యవేక్షణలో ఆదివారం ఒక ఆస్పత్రిలో చికిత్స జరిగింది. సోమవారం తెల్లవారుజామున డాక్టర్ చారి విమానంలో మరొక ప్రాంతానికి బయలుదేరారు. తమ్ముడు విమానం ఎక్కిన కాసేప టి కి సీతాదేవి కన్నుమూశారు.జ్వాలాముఖి, సీతాదేవి దంపతులకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు సంపత్, మూడవ కుమారుడు వాసు హైదరాబాదు లోనే ఉంటారు. రెండవ కుమారుడు శ్రీధర్ కొన్ని సంవత్సరాల ముందే కన్నుమూశారు. ముగ్గురి కొడుకుల పిల్లలు బాగా చదువుకుని స్థిర పడ్డారు. కొందరు విదేశాల్లో ఉన్నారు.ఒక సంప్రదాయ శ్రీ వైష్ణవ కుటుం బం నుంచి వచ్చిన సీతాదేవి జ్వా లాముఖి విప్లవ ఆదర్శలకు అనుగుణంగా కుటుంబాన్ని నడిపారు. వారిద్దరిదీ చాలా అన్యోన్య మ్కెన దాంపత్యం.

# బాలల భవిష్యత్తుకు బంగారు బాటవేయాలి




కేటిదొడ్డి, సెప్టెంబర్15 (నమస్తే ఉదయం)బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కొండాపురం గ్రామ పరిధిలోని సొంత పత్తి చేనులో పనిచేస్తున్న బాలలను గుర్తించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మరియు వారి పిల్లలకు బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఎంఈఓ వెంకటేశ్వర రావు విద్యాప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... బాలలు చదువుకుంటే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. బాలలు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందని, ప్రభుత్వం అనేక మౌళిక సదుపాయా కల్పిస్తోందని, పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు.పొలంలో పని చేస్తున్న నలుగురు విద్యార్థులను గుర్తించి, తిరిగి పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో అవుట్ రీచ్ వర్కర్ ప్రకాష్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

# పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

## దేవరుప్పుల మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ - సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జనగామ, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం): పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని, 42 మంది లబ్ధిదారులకు రూ.42,04,872 విలువైన కళ్యాణలక్ష్మి- షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.తదనంతరం మండలంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.10,05,500 చెక్కులను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారాయి. అలాగే అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిధి ఒక పెద్ద సహాయక హస్తం అవుతోంది. ప్రతి అర్హుడికి ఈ సహాయం చేరేలా కృషి చేస్తున్నాను అని అన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ - ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం మా కుటుంబాలకు గొప్ప తోడ్పాటు. ఎమ్మెల్యే కి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అండాలు, ఎంపీడీవో,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..


స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ సమస్యల పైన మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పాదయాత్రలో మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

# రైతన్న కోసం రాజన్న పాదయాత్ర

జనగామ, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం): జిల్లా లోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, అయ్యవారి గూడెం, గోవర్ధనగిరి, కోమళ్ళ గ్రామాల్లో రైతులకు సాగు నీరు, యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చేపట్టిన "రైతన్న కోసం రాజన్న పాదయాత్ర" సోమవారం జరిగింది.

**హౌస్ అరెస్టు చేసినా వెనక్కి తగ్గని పట్టుదల**

ఉదయం నుంచే పాదయాత్ర ఆపాలని హౌస్ అరెస్టు చేసినా, రైతుల కోసం పోరాటం ఆపలేనని స్పష్టం చేస్తూ, డాక్టర్ రాజయ్య పట్టుదలతో పాదయాత్రను ప్రారంభించారు.

**పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యేల మద్దతు**

డాక్టర్ రాజయ్య కి మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్ ఆయన నివాసానికి చేరుకొని, అనంతరం కుర్చపల్లిలో పాదయాత్రలో పాల్గొన్నారు.

**జెండా ఊపిన జనగాం ఎమ్మెల్యే పల్లా**

తరువాత జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కుర్చపల్లి గ్రామంలో జెండా ఊపి పాదయాత్రకు శుభారంభం చేశారు.

**అడుగడుగున నీరాజనం పట్టిన ప్రజలు**

ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు, రైతులు బారీసంఖ్యలో చేరి డాక్టర్ రాజయ్య కి అండగా నిలబడి, అడుగడుగున ఆయనకు నీరాజనం పట్టారు. మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని పాదయాత్రకు విశేష స్పందన లభించింది.


స్టేషన్ఘన్పూర్ కేజీబీబి లో దిక్సూచి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ కార్డులను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి

# విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణి ప్రారంభం

## స్టేషన్ ఘనపూర్ కేజీబీవీ నుండి ప్రారంభం

## దిక్సూచితో..విద్య,ఆరోగ్యం, మెదడు కి పదును

## సమగ్రాభివృద్ధితో పాటు సమగ్ర ఆరోగ్య పరిరక్షణ

## ప్రతీ విద్యార్టీకి హెల్త్ కార్డు

## ఆరోగ్యంగా ఉంటేనే మంచి కేరిర్

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం):ఆరోగ్యంగా ఉంటేనే చదువు మీద శ్రద్ధ పెట్టడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. దిక్సూచి కార్యచరణ లో భాగంగా జిల్లా లోని అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై...ప్రతి విద్యార్థికి వారి హెల్త్ ప్రొఫైల్ కార్డు అందజేసే కార్యక్రమాన్ని. ఘనపూర్ కేజీవీబీ నుండి సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.దిక్సూచి లో భాగంగా...విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించి వారి ఉన్నత మైన విద్య కు బాటలు వేసేందుకు ఆరోగ్య పరీక్ష లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 8 అంశాలతో రూపొందించిన దిక్సూచి కార్యాచరణలో భాగంగా.. ఈరోజు అన్ని సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను ప్రారంభించి... ప్రతీ విద్యార్థి ఆరోగ్యానికి సంబందించిన పూర్తి వివరాలను హెల్త్ ప్రొఫైల్ కార్డు లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా లోని 39 వివిధ సంక్షేమ పాఠశాలలో ఉన్న 14993 మంది విద్యార్థులకు ఈ కార్డు ను అందజేసి ఆరోగ్య పరీక్ష లు నిర్వహించనున్నట్లు తెలిపారు.చదువు మీద దృష్టి పెట్టాలంటే విద్యార్థులు ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. వారి ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరీక్షించాలనే, ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి, వారు పూర్తిగా ఆరోగ్యంగా ఉ ండేందుకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు. క్రమ శిక్షణ, సమయపాలన, నైతిక విలువలు, నిజాయితీ, ప్రసంగాలు,డబ్బు వినియోగం, పొదుపు, వ్యాయామం, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, కళలు, డిజిటల్ అక్షరస్యత మొదలగు అంశాలలో ప్రతీ రోజూ 30 నిముషాలు కేటాయించి ప్రత్యేకంగా దిక్సూచి అనే పిరియడ్ జరుగుతుం దని, ఇందులో భాగంగా విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకై ఈ పరీక్ష లు నిర్వహిస్తున్న మన్నారు.అకాడమీక్ పుస్తకాల తో పాటు దిక్సూచి లో పొందుపరిచిన వివిధ అంశాల మీద విద్యార్థులు అవగాహన పెంచుకుంటే,ప్రతీ రోజూ ఏదో ఒక చోట విద్యార్థులు ఎలా వ్యవహారించాలనే పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటారన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యధికారి మల్లిఖార్జున రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు


మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిటీ ప్రతినిధులు



సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్న విద్యార్థినులు

# ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

గద్వాల టౌన్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం)ఆధునిక భారతావనికి ఇంజినీరింగ్ పునాదులు వేసిన మహామేధావి, విద్యా ప్రదాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సాయిబాబా అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ నందు భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాలలు , పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశ్వేశ్వరయ్య ఇంజనీరుగా భారతదేశానికి చేసిన విశిష్ట సేవలను ఆయన ముందుచూపుతో ఆలోచించిన ప్రాజెక్టులు నిర్మించిన ఏ విధంగా దేశానికి నీటి వసతులు కల్పిస్తున్నాయో వారు దేశానికి చేసిన నిస్వార్ధమైన సేవను కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ పట్టుదల సమయపాలన పాటిస్తూ.. తాము ఎంచుకున్న రంగంలో ఉన్నతమైన స్థితికి చేరుకొనుటకు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తమ ప్రసంగంలో ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల విద్య కమిటీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల న్యూ.. గంజ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. మహేశ్వర్ రెడ్డి, మరియు గంజ్ కమిటీ సభ్యులు విద్యా కమిటీ వైస్ చైర్మన్ బి. జయ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి జి.విజయ మోహన్, కోశాధికారి తారనాథ్ , డైరెక్టర్ వి. నరసింహు లు , కె. రాములు , ఎన్.భాస్కర్ , ఎన్.రామాంజనేయులు , పాఠశాల ప్రిన్సిపల్, భారతి ఫడ్నీస్ ప్రధానోపాధ్యాయులు, ఈ.కిషోర్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలపై జరిగే హింసాత్మక ఘటనల నివారణకు చర్యలు తీసుకుంటాం



జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ ను సన్మానిస్తున్న అధికారులు



మహిళల నుండి ఫిర్యాదులను సేకరిస్తున్న జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

## జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం)మహిళలపై జరిగే హింసాత్మక చర్యలను, వేధింపులను నివారించడానికి తమ వంతు సహకారం అందించాలని, మహిళలకు అండగా నిలవాలని సంబంధిత అధికారులను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ ఆదేశించారు.సోమవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డా.అర్చన మంజుదార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'జన సునవాయి' పేరుతో సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధిత మహిళలు అందించిన పలు ఫిర్యాదులను ఆమె పరిశీలించి, వివిధ రకాల సమస్యలతో సతమతమయ్యే బాధిత మహిళలకు అధికార యంత్రాంగం అండగా నిలవాలని, తగిన విధంగా తోడ్పాటు అందించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్ పేర్కొన్నారు. వారు అందించే వినతులు, పోలీసు కేసుల విషయంలో చొరవ చూపాలని, పరిపాలనాపరమైన, న్యాయపరమైన సేవలను స్నేహపూర్వక వాతావరణంలో అందించాలని సూచించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో భరణం వచ్చేలా, స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు సూచించారు. ముందుగా బాధితుల సమస్యలను అర్చనా మజుందార్ విన్నారు. కేసు పూర్వాపరాలను, తాజాస్థితి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మహిళలు 56 వినతులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు సంబంధించిన కేసులను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యులు ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని 56 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. గృహహింస కేసులకు సంబంధించి పోలీసులు నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారద, డిఎస్పిలు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఫ్లోరింగ్ నిర్మించిన నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ -2 అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి తమ పాఠశాల విద్యార్థులకు సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో ఫ్లోరింగ్ కొరకై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నరిడికొ వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను కోరారు. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఫ్లోరింగ్ నిర్మించి సోమవారం అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ... బిల్డర్ అసోసియేషన్ వారు ప్రతి ఏటా చేసే సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఫ్లోరింగ్ నిర్మించబడినదని, విద్యను బోధించే ఒక వాలంటరీ సంవత్సరం పాటు జీతభత్యం అసోసియేషన్ ద్వారా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరిడికొ వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి .లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కె .వి .ప్రసాద్ రావు, ట్రెజరర్ కొర్రపాటి సుభాష్ బాబు మరియు సభ్యులు డి . కోటేశ్వరరావు, ఎం . పవన్ నాయుడు, కే . లక్ష్మీపతి రాజు, పేరలి ఏబు, కే .శ్రీనివాసరావు మట్ట రమేష్ , కట్ట వెంకట్రావు, అద్దంకి సురేష్, ఎన్ . దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో సేవా పక్షం కార్యక్రమాల సన్నాహక సమావేశం

### తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలి: మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల సన్నహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరైయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ జన్మదినం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగావిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3కే మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేయడమైనది. అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి కుమార్, శంకర్ రెడ్డి, మహేందర్, అభిషేక్ గౌడ్, హరి ప్రసాద్, శివరంజన్, రమేష్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## నడిగడ్డ తండా వాసులను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దు

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జాటోత్ హుస్సేన్ నాయక్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం) నడిగడ్డ తండా వాసులను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి నడిగడ్డ తాండాలో జిల్లా ఎస్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందు ప్రజలను కాపాడుకోవాలని, ఆ తర్వాతే ఆస్తులను కాపాడాలని, అంతేగానీ ఆస్తుల కోసం పేద ప్రజల ఇళ్లలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ పూర్తిగా రాజ్యాంగ బద్ధమైన సంస్థ



అని, గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారానికి ముందుంటుందని వివరించారు. నడిగడ్డ తండా లోపలికి ఎట్టి పరిస్థితుల్లోను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు, సిబ్బంది వెళ్ళొద్దని, వీలైతే నివాసాలు ఉండే ప్రాంతం వరకు హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి మిగిలిన స్థలాన్ని రక్షించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి వారంలోగా తనకు పూర్తి నివేదిక సమర్పించాలని హుస్సేన్ నాయక్ సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఈ వేదిక సమస్యల పరిష్కారానికి తొలిమెట్టుగా మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూ నడిగడ్డ తాండా వాసులకు కావాల్సిన సదుపాయాలన్నీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కస్టోడియన్ అధికారి కమలేశ్, సీఆర్పీఎఫ్ అధికారి అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి కే.ఈ. రామేశ్వరి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో ఉన్న మండల పరిషత్ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్యయ అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీనివాసరావు షీల్డ్ లు బహూకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అక్షర జ్ఞానాన్ని అందించి, అజ్ఞానపు చీకట్లను తొలగించి, బంగారు భవిష్యత్తుకు బాటలు చూపి, తరగతి గదుల్లో దేశ భవితను తీర్చిదిద్దే మార్గదర్శకులు ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు మధుసూదన్, సాబర్ ఆలీ, కుమార్, సువర్ణ, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

### డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి



రాజేంద్రనగర్, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రోడ్లపై ఇక మీదట చెత్త వేస్తే జరిమాన విధించడం తో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన సిబ్బందితో ఉప్పర్ పల్లి ఆరాంఘర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. రోడ్లపై చెత్తను వేయడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు రకాల అనారోగ్యాలకు కారకులైన వారమౌతామన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండ తమ ఇంటి వద్దకు వచ్చి స్వచ్ఛ అటోలకు ఇవ్వాలన్నారు. ఇంటింటికి వచ్చి చెత్తను తీసుకువెళుతున్న వారికి చెత్తను ఇవ్వకుండ ఇక మీదట రోడ్లపైన వేస్తే భారీ జరిమానాలు, కఠిన శిక్షలు విదించడం జరుగుతుందన్నారు.

## ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన సమస్యలు సత్వరమే పరిష్కారం చేయాలి

### కలెక్టర్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (నమస్తే ఉదయం) ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్,సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసిస్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (33) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ - 25, ఇతర శాఖలకు - 08, మొత్తం 33 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శిశువు పోలియో చుక్కలు వేయించుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి వెంకటేశ్వర్లు

### అక్టోబర్ 12 న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం) అక్టోబర్ 12 న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంలో జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్ళ లోపు పిల్లలు 4 లక్షల తొంబై వేల మంది పిల్లలు ఉన్నట్లు సర్వే లో గుర్తించడం జరిగిందని అన్నారు.అక్టోబర్ 12 న (ఆదివారం )పోలియో భూత్ లలో పోలియో చుక్కలు వేస్తారని తప్పని సరిగా అందరూ ఆ రోజు భూత్ లోకి వెళ్ళి చుక్కలు వేయించాలని సూచించారు. 13 నుండి 15 వ తేదీ వరకి ఇంటింటికి వెళ్ళి ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బందిని, ఆరోగ్య కార్యకర్తలను ఆశ కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో భాగ్యస్వాములు చేయడం జరిగిందని తెలిపారు, పాఠశాలల పిల్లలకు, ఇతర 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ మహమ్మారి దరిదాపులోకి రాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదికారులు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



అంగన్వాడీ టీచర్ల సమస్యలను అసెంబ్లీ లో చర్చించాలని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న అంగన్ వాడి టీచర్లు, నాయకులు

## అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలి

బుద్వేల్, సెప్టెంబరు 15 (నమస్తే ఉదయం) : అంగన్వాడీ టీచర్స్ కు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విదంగా నెలకు రూ. 18వేల వేతనం, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఆనిత లు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను అసెంబ్లీ లో చర్చించాలని కోరుతు సోమవారం ఉదయం మైలార్దేవుపల్లి లో నివాసం ఉండే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను అంగన్వాడీ టీచర్లతో కలసి వినతి పత్రం అందజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ, ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను ఆంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలన్నారు. ఎఫ్ఎర్ఎస్ ను రద్దు చేయాలని కోరారు. రిటైర్మెంట్ జీవో సెంబర్ 8ని సవరణ చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, 24 రోజుల సమ్మె వేతనాన్ని చెల్లించాలన్నారు. మూడు నెలల పీఆర్సీ. మినీ టీచరు 14 నెలల ఏరియర్స్, రీటక్మెంట్ అయిన వాళ్లకు 10 నెలల సీబీఈ బకాయిలు ఇవ్వాలన్నారు. సీనియర్స్ ను ఐటి ఇంక్రిమెంట్ చెల్లించాలన్నారు. మట్టి ఖర్చుల జీవో 11ను సవరించాలని కోరారు. టీచర్స్ తో సహ, హెల్పర్స్ కు కూడా 20వేలను చెల్లించాలన్నారు. 2017 నుంచి రావాల్సిన టీఏ, డీఏ ఇంక్రిమెంట్లు, ఇంచార్జీ అలవెన్సు బకాయిలు లు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ టీచర్లకు, హెల్బర్లకు ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలన్నారు. వీటన్నింటిపై అసెంబ్లీలో చర్చించి న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కోరగా, అయన అసెంబ్లీలో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో నాయకులు పీసీకే భాస్కర్, ఎన్ జంగయ్య, సెమెన్ బేగం, మాధవి. సుమలత, జ్యోతి, శోభారాణి, సబిత, విమల, నవనీత, మంజుల, రాధ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733